ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.11.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశం ధర్మభూమి అని, గొప్ప మహర్షులు, గురువులు పొందిన భూమి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
2. అమెరికా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ఆ దేశంలో ఈరోజు ఎన్నికలు జరగనున్నాయి.
3. ఆస్ట్రేలియా లోని కాన్ బెర్రాలో 15వ భారత్, ఆస్ట్రేలియా విదేశీ మంత్రుల కార్యాచరణ ప్రణాళిక చర్చల్లో భారత విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్ని వాంగ్ చర్చల్లో పాల్గొన్నారు.
4. చైనా జింగ్ షా లో జరిగిన ప్రపంచ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భారత్ క్రీడాకారిణి తనూశ్రీ పాండే రజత పతకం సాధించారు.

## PREZ - ASIAN BUDDHIST SUMMIT

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో తొలి ఆసియా బౌద్ధ సదస్సుకు హాజర య్యారు. భారతదేశం ధర్మభూమి అని, ప్రతి కాలంలో గొప్ప మహర్షులు, గురువులు పొందిన భూమి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఆసియా బౌద్ద మహా సభలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ... ఈ మార్గ నిర్దేషకులలో బుద్దునికి ప్రత్యేక స్థానం ఉందని చెప్పారు. బోది వృక్షం కింద సిద్దార్థ గౌతమ్ కు జ్ఞానోదయం కావడం చరిత్రలో అసాధారణ సంఘటన అని చెప్పారు. అనేక రంగాల్లో ఈనాడు ప్రపంచం మనుగడ సంక్షోభంలో పడిందని అంటూ ద్రౌపది ముర్ము... మానవాళికి బౌద్ధ సమాజం ఇవ్వగలిగింది ఎంతో ఉందని అన్నారు. ఆసియాను బలోపేతం చేయడంలో బౌద్దానికి ఉన్న పాత్ర గురించి, అలాగే ఆసియాకు ప్రపంచానికి

నిజమైన శాంతిని తీసుకురావడంపై చర్చించవలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. శాంతి, అహింస బౌద్ధ సందేశం ప్రధాన అంశాలని రాష్ట్రపతి వివరించారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఇంటర్నేషనల్ బౌద్ధ సమాఖ్య (ఐబిసి) సహకారంతో ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. బౌద్ధ మతం ఒక పురాతన సంప్రదాయం కాగా ఇది పొరుగు దేశాలలోనే కాకుండా వివిధ దేశాలకు విస్తరించింది. "ఆసియాను బలోపేతం చేయడంలో బుద్ధ ధర్మం పాత్ర" అనే ఇతివృత్తంతో ఈ శిఖరాగ్ర సమావేశం జరుగుతుంది.

**NSD**

**US PREZ POLLS**

అమెరికా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ఆ దేశంలో ఈరోజు ఎన్నికలు జరగనున్నాయి. రిపబ్లికన్ అభ్యర్థి , మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , డెమొక్రాటిక్ అభ్యర్థి , ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మధ్య గట్టి పోటీ ఉంది. ఆ దేశంలో వివిధ కాలమానాలు ఉన్నందున, ఈరోజు భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5.30 నుండి 7.30 గంటల మధ్య పోలింగ్ ప్రారంభమవుతుంది. దేశంలోని చాలా పోలింగ్ కేంద్రాల లో రేపు భారత కాలమానం ప్రకారం ఉదయం 5.30 నుండి 9.30 గంటల మధ్య పోలింగ్ ముగుస్తుంది. పోలింగ్ ముగిసే సమయానికి ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి . అయితే అమెరికా తదుపరి అధ్యక్షుడిగా ఎవరు ఎన్నిక అయినది అనే విషయం తెలియడానికి కొన్ని రోజులు ఆగ వలసి ఉంటుంది. పోస్టల్ ఓటింగ్ విధానాన్ని ఉపయోగించి చాలా మంది ఇప్పటికే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమెరికాలో దేశాధ్యక్షుడు ప్రజల ఓటు ద్వారా ఎన్నుకోబడరు, కానీ ఎలక్టోరల్ కాలేజ్ అని పిలువబడే పరోక్ష ఎన్నికల విధానం ద్వారా ఎన్నుకోబడతారు. తదుపరి అమెరికా అధ్యక్షుడు కావాలనుకునే అభ్యర్థికి 538 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లలో 270 లేదా అంతకంటే ఎక్కువ ఓట్ల సంపూర్ణ మెజారిటీ లభించవలసి ఉంటుంది. వచ్చే ఏడాది జనవరి 6న, కాంగ్రెస్ ఉమ్మడి సెషన్‌లో ఎన్నికల ఓట్లను లెక్కిస్తారు. ఒక అభ్యర్థి 270 ఓట్లను చేరుకుంటే, జాతీయ ప్రజానీకపు ఓటును కోల్పోయినప్పటికి, వారు అధ్యక్షుడిగా

ఎన్నికైనట్లు ప్రకటించబడతారు. అధ్యక్ష ప్రమాణ స్వీకారోత్సవం జనవరి 20న జరుగుతుంది. నాలుగు సంవత్సరాల పాటు పదవీలో కొనసాగుతారు.

NSD

## CHHATH PUJA

నాలుగు రోజుల పాటు చట్ పూజ ఈరోజు నహాయ్ కాయ్ ఆచారంతో ప్రారంభమవుతోంది. ఈనెల 8వ తేదిన సూర్య భగవానుడి పూజతో ఈ పండగ ముగుస్తుంది. పండగ తొలి రోజైన ఈరోజు భక్తులు వివిధ నదులు, చెరువుల్లో పుణ్య స్నానాలు చేసి సూర్య భగవానుడికి పూజలు చేస్తున్నారు. కాగా బీహార్ లో గంగా, కోసి, గండక్, భాగమతి, ఇతర నది ఒడ్డులకు ఇప్పటికే భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఈ పండగలో రెండవ రోజు రేపు కర్ణాను నిర్వహిస్తారు. అనంతరం 36 గంటల కఠిన ఉపవాస దీక్షను చేపడతారు. గంగా, కోసి, గండక్, భాగమతి నది తీరాల్లో, అలాగే ప్రసిద్ధ సూర్య భగవానుడి దేవాలయాల్లోని చత్ ఘాట్ ల వద్ద కూడా భక్తులు చత్ పూజ నిర్వహిస్తారు. ఔరంగాబాద్ లోని దియో, పాట్నా లోని ఒలార్క్ సూర్య భగవానుడి దేవాలయం, నలంద జిల్లాలోని ఓంగరి ధామ్ సూర్య భగవానుడి దేవాలయానికి ఇప్పటికే పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. చట్ పూజ సందర్భంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

NSD

## NEPAL CHHATH

చట్ పండగ సందర్భంగా నేపాల్ లోని తెరాయ్, ఖాడ్మాండ్ లోని నది తీరాలను, చెరువులను శుభ్రపరిచి ప్రత్యేకంగా అలంకరించారు. ఖాట్మాండ్ లోని భాగమతి నది తీరంలోని కమల్ పోకరి, గౌరీ ఘాట్ వద్ద చట్ పూజలు నిర్వహిస్తారు. మధ్యప్రదేశ్ లో చట్ పూజ నిర్వహించేందుకు రాణిగడ్, నగావా పోకరి, చప్కాయా పోకరి, దశరథ్ పోకరి ప్రసిద్ధి గాంచింది.

**NSD**

## FINANCE COMMISSION

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను హర్యానా, త్రిపుర, మిజోరాం గ్రామీణ ప్రాంతాలకు 15వ

ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేసింది. మొదటి విడతగా హర్యానా పంచాయతీ రాజ్ సంస్థలకు, స్థానిక గ్రామీణ సంస్థలకు 194 కోట్ల 86 లక్షల 7 వేల అన్ టైడ్ నిధులను మంజూరు చేసింది. రాష్ట్రంలోని 18 అర్హత గల జిల్లా పంచాయతీలకు, 139 బ్లాక్ పంచాయతీలకు, 5,911 గ్రామ పంచాయతీలకు ఈ నిధులు పంపిణి చేశారు. త్రిపుర లోని 1,260 స్థానిక గ్రామీణ సంస్థలకు మొదటి విడతగా 31 కోట్ల 40 లక్షల రూపాయల అన్ టైడ్ గ్రాంట్లు విడుదల చేయగా, 47 కోట్ల 10 లక్షల రూపాయల టైడ్ గ్రాంట్లను విడుదల చేశారు. మిజోరాంలో రెండవ విడతలో పంచాయతీ రాజ్, స్థానిక గ్రామీణ సంస్థలకు 14 కోట్ల 20 లక్షల రూపాయల అన్ టైడ్ గ్రాంట్లను విడుదల చేశారు.

**NSD**

**JAISHANKAR - AUSTRALIA**

ఈరోజు ఆస్ట్రేలియా లోని కాన్ బెర్రాలో 15వ భారత్, ఆస్ట్రేలియా విదేశీ మంత్రుల ప్రణాళిక చర్చల్లో మన విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్ని వాంగ్ పాల్గొన్నారు. ఇరు దేశాల మంత్రులు భారత్, ఆస్ట్రేలియా పొరుగు ప్రాంతాలు, ఇండో పసిఫిక్, పశ్చిమాసియా, ఉక్రెయిన్, ప్రపంచ వ్యూహాత్మక పరిస్థితులపై చర్చలు జరిపారు. భారత్, ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థిరంగా వృద్ధి చెందుతోందని జై శంకర్ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు. పటిష్టమైన రాజకీయ సంబంధాలు, రక్షణ, భద్రత సహకారం, వాణిజ్యం విస్తరణ, విద్యా రంగంలో లోతైన సంబంధాలకు ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని జై శంకర్ పేర్కొన్నారు.

NSD

**REV JAISHANKAR - AUSTRALIA**

ఇదిలా ఉండగా, కెనడా లోని హిందూ దేవాలయంపై జరిగిన దాడిపై విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ జై శంకర్ ఆందోళన చెందారు. ఈ ఉదయం కాన్ బెర్రాలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రితో సంయుక్త విలేకరుల సమావేశంలో జై శంకర్ మాట్లాడుతూ... కెనడాలో వేర్పాటు దళాలకు రాజకీయ పలుకుబడి వుందని విచారం వ్యక్తం చేశారు. ఎటువంటి కారణాలు

లేకుండా ఆరోపణలు చేయడం కెనడా దోరణిగా మారిందని ఆయన విమర్శించారు.

**NSD**

## MAHARASHTRA ELECTIONS

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ తర్వాత మొత్తం 4 వేల 140 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. శాసనసభ ఎన్నికల్లో 288 స్థానాలకు దాఖలైన 7,078 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయి. కాగా, 2,938 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. గోపాల్ షెట్టి, స్వీక్రితి శర్మ, విశ్వజిత్ గైక్వాడ్, ధనరాజ్ మహాలే తో సహా పలువురు మహాయుతి కూటమికి చెందిన అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహిరించుకున్నారు. మహా వికాస్ అఘాడి కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముక్తార్ షేక్, మదు చావన్, మదురిమ రాజు చత్రపతి నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. పిజన్స్ అండ్ వర్కర్స్ పార్టీకి మద్దతుగా పెన్, పన్వేల్, ఆలీబాఘ్ నియోజకవర్గంలోని శివసేన అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. కాగా, ఈనెల 20వ తేదిన మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికల పోలింగ్ జరగనుంది. 23వ తేదిన ఓట్లు లెక్కిస్తారు.

NSD

## PM-MAHA RALLY

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపధ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 8వ తేది నుండి 14వ తేదిలలో తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పలు ర్యాలీల్లో పాల్గొంటారు. ఈనెల 8వ తేదిన దూలే, నాసిక్ లో ఎన్నికల సమావేశాలు, 9వ తేదిన అఖోలా, నవంబర్ 12న చంద్రపూర్, చిమూర్, షోలాపూర్, పూణే, నవంబర్ 14వ తేదిన సంబాజీనగర్, నవీ ముంబై, ముంబై లలో నిర్వహించే ర్యాలీలలో ప్రధానమంత్రి పాల్గొంటారని మహారాష్ట్ర బిజెపి అధినేత చంద్రశేఖర బవాన్ కులే తెలిపారు.

NSD

## SOFT TENNIS- SILVER

సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో చైనాలో జింగ్ షా లో జరిగిన ప్రపంచ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భారత్ క్రీడాకారిణి తనూశ్రీ పాండే రజత పతకం సాధించారు. నిన్న మహిళల సింగిల్స్ పోటీల్లో అండర్ 21 విభాగంలో చైనీస్, తైపికి చెందిన చాంగ్ మింగ్ యు తో పోటిలో 3-4 పాయింట్ల తేడాతో రజత పతకం సాధించింది. అంతకుముందు తనూశ్రీ జపనీస్ ప్రత్యర్థితో తలపడి సెమీ ఫైనల్ కు చేరుకుంది.

**NSD**

## TELANGANA- PADDY PROCUREMENT

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉమ్మడి జిల్లాకో ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించిందన్నారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని జిల్లాల్లో కొనుగోళ్లు చేపట్టాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. ఇలా ఉండగా, వరిధాన్యం సేకరణ ప్రక్రియలో మిల్లర్లు సహకరించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ సీజన్ లో 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

NSD

**KAH** **DP-I**
**05.11.2024**

## PREZ - ASIAN BUDDHIST SUMMIT

President Droupadi Murmu today said India is the blessed land of Dhamma and in every age, there have been great masters and mystics. Addressing the gathering of the first Asian Buddhist Summit in New Delhi, President Murmu said the Budhha holds a uniqie place among these pathfinders. She highlighted that the enlightenment of Sidhhartha Gautam under the Bodhi tree in Budh Gaya is an event unparalelled in history. The President said that when the world today is facing an existential crisis on many fronts, the Budhhist community has much to offer to humankind. She stressed the need to discuss the role of Budhhism in strenghtening Asia and how it can bring real peace to Asia and the world. She said Budhhism's central messsage remains focused on peace and non violence and highlighted that the world needs compassion today.

**(S/B PRESIDENT)**

The Ministry of Culture, in collaboration with the International Buddhist Confederation, is organizing the two day Summit to honour Buddhism, an ancient tradition that not only flourished within its borders but also spread to various countries. The theme of the summit is "The Role of Buddha Dhamma in Strengthening Asia."

**<><>Suparna/1145 hrs**

**SHUKLA MP-II 05.11.2024**

**US PREZ POLLS**

The United States will go to polls today to elect a new President. Republican nominee and former President Donald Trump and Democratic candidate and Vice President Kamala Harris are locked in a tough fight for the top post. As the country has multiple time zones, polling in the US will begin today between 5.30 pm and 7.30 pm India Standard Time. Most polling stations in the country will close between 5.30 am and 9.30 am Indian time tomorrow. Results of the elections are expected as polling closes, but it will take days before it is known who will be the next US president. Many people may have already cast their vote ahead of time using the postal voting system. In the United States, the President is not elected by popular vote but by an indirect election system called the Electoral College. A candidate aspiring to become the next US president needs an absolute majority of 270 or more votes out of 538 electoral college votes. On 6th of January, next year, a joint session of Congress counts the electoral votes. If a candidate reaches 270 votes, they are declared the President-elect, even if they lose the national popular vote.

The inauguration occurs on 20th of January, marking the start of their four-year term in office.

**CB/SWATI/NET/0430**

**KAH DP-I 05.11.2024**

**REV JAISHANKAR - AUSTRALIA**

External Affairs Minister Dr S Jaishankar has termed the attack on a Hindu temple in Canada as deeply concerning. In a joint press conference with his Australian counterpart Penny Wong at Canberra this morning, Dr Jaishankar expressed concern that political space is being given to extremist forces in Canada. He said that Canada has developed a pattern of making allegations without providing specifics. He called Cananda putting Indian diplomats under surveillance as unacceptable. On being asked about the attacks on Hindu temples in Canberra, the Australian Foreign Minister called the attacks as upsetting for Indian community. She said all Australians, regardless of their faith and culture, are entitled to be safe and they are entitled to be respected. Dr Jaishankar participated in the 15th India - Australia Foreign Ministers' Framework Dialogue with his Australian counterpart today. Both Ministers discussed India and Australia's neighbourhoods, Indo-Pacific, West Asia, Ukraine and the global strategic scenario. In a social media post, Dr Jaishankar said India-Australia Comprehensive Strategic Partnership is growing steadily. He said this is reflected in stronger political ties, robust defence and security cooperation, expanded trade, greater mobility and deeper educational linkages.

**<><><>Suparna/1115 hrs**

**KAH DP-I 05.11.2024**

**FINANCE COMMISSION**

Centre has released the Fifteenth Finance Commission Grants during the financial year 2024-25, for the Rural Local Bodies of Haryana, Tripura and Mizoram. Panchayati Raj Institutions and Rural Local Bodies of Haryana have been given Untied grants amounting to 194.867 crore rupees as part of the 1st installment. These funds have been disbursed for 18 eligible District Panchayats, 139 Block Panchayats and 5911 Gram Panchayats in the state that fulfilled the mandatory conditions for release.

For Rural Local Bodies in Tripura, the 1st installment of Untied grants amounting to 31.40 crore rupees and 1st installment of Tied grants

amounting to 47.10 crore rupees have been released. These funds are for all the 1260 Rural Local Bodies. Funds released for Panchayati Raj Institutions and Rural Local Bodies of Mizoram includes 2nd installment of Untied grants of 2022-23 amounting to 14.20 crore rupees and 2nd installment of Tied grants of 2022-23 amounting to 21.30 crore rupees. These funds are for all 834 village councils including Autonomous District Council areas.

**<><><>Suparna/1127 hrs**

**SHUKLA::HK MP-I 05.11.2024**

**MAHARASHTRA ELECTIONS**

In Maharashtra, 4 thousand 140 candidates have been left in the fray after the withdrawal of nominations for assembly elections. More from our correspondent:

**(V/C-PRARTHNA)**

***"The nomination of 7 thousand and 78 candidates had been found valid for 288 seats of the Maharashtra Legislative Assembly. 2 thousand 938 candidates have withdrawn their nomination. Several rebels of Mahayuti alliance including Gopal Shetty, Swikriti Sharma, Vishwajit Gaikwad, Dhanraj Mahale and others withdrew their independent nominations. On the Maha Vikas Aghadi's (MVA) side, notable withdrawals include Congress rebel Mukhtar Shaikh, Madhu Chavan and candidate Madhurima Raje Chhatrapati. The Shiv Sena (UBT) withdrew its candidates in Pen, Panvel and Alibaug, extending support to ally Peasants and Workers Party (PWP). Maratha quota activist Manoj Jarange-Patil's candidates also withdrew their nominations. Voting in the state will be held on 20th November and counting of votes will take place on 23rd November.C PRARTHNA, AKASHVANI NEWS, MUMBAI."***

**C PRARTHNA/MUMBAI/MAIL/0723**

**SHUKLA::HK MP-I 05.11.2024**

**PM-MAHA RALLY**

Prime Minister Narendra Modi will address a series of rallies from 8 to 14 of this month in Maharashtra for the Assembly polls. Maharashtra BJP Chief Chandrashekhar Bawankule said Mr Modi is likely to address 11 rallies between November 8 and 14 which includes election meetings in Dhule

and Nashik on November 8, Akola and Nanded on November 9, Chandrapur, Chimur, Solapur and Pune on November 12 and Sambhajinagar, Navi Mumbai, and Mumbai on November 14.

**C PRARTHNA/MUMBAI/MAIL/0634**

**SHUKLA::HK MP-I 05.11.2024**

**TELANGANA- PADDY PROCUREMENT**

Telangana Chief Minister A Revanth Reddy has directed the concerned officials to take all steps required for smooth procurement of paddy across the state. The Chief Minister directed the officials concerned to speed up paddy procurement and suggested that the special officers should visit purchasing centres. The state government has already designated IAS officers as Special Officers for various districts to ensure effective implementation of government schemes and developmental programmes. Mr Reddy asked the authorities to address farmers' grievances, if any, on the spot, and to closely monitor paddy procurement from time to time. Meanwhile, Civil Supplies Minister N Uttam Kumar Reddy urged millers to support in procuring paddy. He announced that Telangana State was poised to achieve record paddy production, estimating over 150 lakh metric tonnes this season. Further, the state government is paying a bonus of 500 rupees per quintal on fine paddy, benefitting lakhs of farmers. Speaking to the media in Suryapet district yesterday, the minister assured that the State government was prepared to purchase every grain from farmers and had allocated 20 thousand crore rupees for the procurement drive. He added that additional funds will be arranged if necessary to ensure smooth operations. The Minister stressed that all necessary arrangements had been made to prevent any inconvenience to farmers.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0637**

**SHUKLA::HK MP-I 05.11.2024**

**CHHATH PUJA**

The four-day long Chhath Puja will begin today with the ritual of Nahay-Khay. The festival of worship of the Sun God will conclude on 8th November. On the first day of the festival today, devotees are taking holy dip in different rivers, ponds and reservoirs. They are performing puja of the Sun God. After that they will consume cooked food items like Arwa rice, Chana dal and green vegetable gourd in form of the Prasad. In Bihar, a large number of devotees are gathered at the banks of Ganga, Kosi, Gandak, Bagmati and other rivers.

Tomorrow Kharna will be performed. After that a tough and 36 hour long fast will begin in which devotees abstain from drinking water.

The First Arghya or oblations to the setting Sun will be offered on the seventh November. On the 8th November the devotees will offer second and the final Arghya to the rising Sun standing in water, marking the culmination of the festival. Devotees will perform Chhath Puja on the banks of Ganga, Gandak, Koshi, Sone, Kamla Balan and other rivers of Bihar. Besides this the Puja will be performed at Chhath Ghats of several other famous Sun temples. Large number of devotees have reached at famous temples like Deo in Aurangabad, Olark Sun temple in Patna, Ongaridham Sun temple in Nalanda district. Chief Minister Nitish Kumar has greeted people on the occasion of Chhath Puja.

**DHARMENDRA/PATNA/MAIL/0803**

**KAH:HC DP-II 05.11.2024**

**NEPAL CHHATH**

In Nepal, ponds and river banks in Terai and Kathmandu Valley are being cleaned and specially decorated for the Chhath festival. In Kathmandu Valley, Kamalpokhari and Gaurighat at River Bagmati are preferred places to perform chhath puja. In Madhesh Pradesh, Ranighat, Nagawapokhari, chhapakaiya Pokhari, Dashrath pokhari and other ponds are popular for people performing chhath puja. This year, the main day of the Chhath festival falls on November 7. The government has also announced a public holiday on the occasion. Bananas are considered a must-have for the people observing the Chhath festival. Since the local produce is not enough, Bananas of around 1.7 lakh kilograms worth 1.7 crore Indian Rupees were imported into Nepal through the Raxaul border point. Around 4000 kg of bananas were imported through Bhitta Mod Point in Janakpur during the same period.

**<><><> Sweta Singh/Kathmandu/MAIL/1054 HRS**

**KAH DP-I 05.11.2024**

**JAISHANKAR - AUSTRALIA**

External Affairs Minister Dr S Jaishankar participated in the 15th India - Australia Foreign Ministers’ Framework Dialogue with Australian Foreign Minister Penny Wong in Canberra today. Both Ministers discussed India and Australia's neighbourhoods, Indo - Pacific, West Asia, Ukraine and the global strategic scenario. In a social media post, Dr Jaishankar said India-Australia Comprehensive Strategic Partnership is growing steadily. He said this is reflected in stronger political ties, robust defence and security

cooperation, expanded trade, greater mobility and deeper educational linkages.

**><><>Suparna/1036 hrs**

**SHUKLA MP-II 05.11.2024**

**SOFT TENNIS- SILVER**

In Soft Tennis, India's Tanushree Pandey has clinched the Silver Medal at the World Soft Tennis Championship at Jingshan in China. She faced a defeat against Chiang Min Yu of Chines Taipei, 3-4, in the Under 21 Women's Individual Singles final yesterday. Earlier, Tanushree triumphed over her Japanese opponent, 4-3, in a fiercely contested semifinal match. While in the quarterfinal, she had defeated her Chinese opponent by the same scoreline.

**VISHNU/NET/0542**